
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
బుధవారం 25 మార్చి 2026

# చెవుల్లో పూలు పెట్టొద్దు...! లెక్కలు చెప్పండి..!

- హంద్రీనీవా కాలువ ద్వారా తెచ్చిన 52 టీఎంసీల నీటిని ఎక్కడెక్కడి పంపారో శ్వేతపత్రం విడుదల చేయండి..!
- కనీసం ఒక టీఎంసీ నీటినైనా పేరూరు డ్యాంకు తీసుకొచ్చారా..!
- హంద్రీనీవా కాలువ లైనింగ్ పనుల్లో వెయ్యికోట్ల దోపిడీ జరిగింది..!
- మేము వరుసగా మూడేళ్లు పేరూరు డ్యాం నింపాం..!
- పరిటాల సునీత, అమిలేని సురేంద్రబాబుకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదు..!
- పెన్నానది గర్భం నుంచి రోజుకు 500 ట్రాక్టర్ల ఇసుకను అమ్ముకున్నారు..!
- దాదాపు వెయ్యి కోట్ల రూపాయల ఇసుక దోపిడీ జరిగింది..!
- 2002కు పూర్వం ఉన్న కరువు పరిస్థితులు ఇప్పుడు మళ్లీ కనిపిస్తున్నాయి..!
- అన్నదాతను ఇబ్బంది పెట్టిన ఈ ప్రభుత్వం నాశనం అవుతుంది..!
- ప్రజలు మిమ్మల్ని తరిమితరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి..!
- మేము ప్రజల్లోకి వెళ్లి మీరు చేస్తున్న అన్యాయాలను ఎండగడతాం..!



రాప్తాడు, మార్చి 24 (అనంత ప్రభ)
చరిత్రలో ఎప్పుడూ లేనంతగా హంద్రీనీవా కాలువ ద్వారా రాయలసీమ జిల్లాలకు 8 నెలల్లో 52 టీఎంసీల నీటిని తెచ్చామని చెబుతున్నారు. ఇందులో ఉమ్మడి అనంతపురం జిల్లాకు 43 టీఎంసీల నీరు చేరిందని చెబుతున్నారు. మరి చిత్తూరు జిల్లా కుప్పంకు నీరు తీసుకెళ్లేందుకు 3850 కోట్లు ఖర్చు చేసి కాలువకు లైనింగ్ చేశారు. మరి ఇందులో కుప్పంకు ఎన్ని టీఎంసీల నీళ్లు తీసుకెళ్లింది చెప్పడం లేదు. అన్ని కోట్లు ఆర్నెళ్లల్లో ఖర్చు చేసింది కాంట్రాక్టర్‌కు లబ్ధి చేకూర్చేందుకా? నేతల కమీషన్ల కోసమా? పేజ్--2లో ఉన్న ఉమ్మడి అనంతపురం జిల్లాను ఎండబెట్టడానికా?. మీరు హంద్రీనీవా ద్వారా తెచ్చామంటున్న నీటిలో ఏ మేరకు చిత్తూరు జిల్లాకు తీసుకెళ్లారు, ఎంత నీరు చెరువులకు నింపారు, ఎంత నీరు భూగర్భజలాలకు వెళ్లిందో శ్వేతపత్రం విడుదల చేయాలి. చెవుల్లో పూలు పెట్టొద్దు. లెక్కలు చూపండి" అని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్న గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వైఎస్సార్‌సిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హంద్రీనీవా కాలువ కింద ఉన్న గ్రామాలను పరిశీలించండి. హంద్రీనీవా కాలువకు లైనింగ్ పనులు చేయడం వల్ల భూగర్భజలాలు ఇంకిపోతాయి. గతంలో ఏటా సుమారు 50 టీఎంసీల దాకా హంద్రీనీవా కాలువ ద్వారా నీళ్లు వచ్చినా చెరువులు నింపడం పోనూ తక్కిన నీరంతా భూగర్భజలాలు పెరిగేవి. వైఎస్ఆర్ హంద్రీనీవా కాలువను తీసుకురావడం వల్లే జిల్లా రైతులు ఈరోజు నీటిని చూస్తున్నారు.

మీరు చేసిన లైనింగ్ పనుల్లో సుమారు వెయ్యికోట్ల దోపిడీ జరిగింది. అదే 3850 కోట్లతో 60 శాతం పనులు పూర్తయిన గాలేరు--నగరి నుంచి చిత్తూరు జిల్లాకు హంద్రీనీవా నీరందించే లిఫ్ట్‌ఇరిగేషన్ స్కీమ్‌ను పూర్తి చేసిండొచ్చు. అలాగే హంద్రీనీవా పేజ్--2లో దాదాపు నాలుగు లక్షల ఎకరాల ఆయకట్టుకు డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థను ఏర్పాటు చేసిండొచ్చు. పిల్ల కాలువలను ఏర్పాటు చేసిండొచ్చు.

అలా కాకుండా కేవలం కమీషన్లకు కక్కుర్తి పడి హంద్రీనీవా లైనింగ్ పనులు చేపట్టారు. ఫలితంగా మరీ ఎక్కువగా రాప్తాడు, ధర్మవరం, పుట్టపర్తి, కదిరి నియోజకవరాగ్లో భూగర్భజలాలు దారుణంగా పడిపోయాయి. పశువులకు తాగేందుకు నీళ్లు దొరక్క కబేళాలకు తరలించే పరిస్థితి నెలకొంది.

అలాగే జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు పేరూరు డ్యాంకు హింద్రీనీవా నుంచి వరుసగా మూడేళ్లు మడకశిర బ్రాంచ్ కెనాల్ నుంచి నీళ్లు వదిలి డ్యాంను నింపాం. గేట్లు ఎత్తి దిగువు ఉన్న పెన్నానదికి కూడా వదిలారు. ఫలితంగా పెనుకొండ నియోజకవర్గం రొద్దం, పావగడ, కంబదూరు, కనగానపల్లి, రామగిరి,ఆత్మకూరు, రాప్తాడు మండలాల్లో భూగర్భజలాలు పెరిగి రైతులు సంతోషంగా వ్యవసాయం చేసుకున్నారు.

మరియు ఈరోజు 52 టీఎంసీల నీటిని హంద్రీనీవా నుంచి తీసుకొచ్చిన మీరు..ఒక టీఎంసీ నీటిని కూడా పేరూరు డ్యాంకు ఎందుకు ఇవ్వలేదు. ఆయా మండలాల రైతులు గోడు వినిపించలేదా? కనిపించలేదా? పేరూరు డ్యాం కింద రాప్తాడు, కళ్యాణదుర్గం నియోజకవర్గాలకు ఆయకట్టు ఉంది. పరిటాల సునీత, అమిలేని సురేంద్రబాబుకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదు. డ్యాంకు నీటిని వదిలితే కింద ఉన్న ఇసుకను అమ్ముకోలేమనే స్వార్థంతో మీరు పేరూరు డ్యాంకు నీళ్లు రాకుండా చేశారు. మొదటి సంవత్సరంలోనే రిపేరీ పేరుతో గేట్లు తొలిగించి ఉన్న నీటిని కూడా కిందకు పోయేలా చేసింది పరిటాల సునీత. రిపేరు అయిన తర్వాత గేట్లు తగిలించారు మరి నీరెందుకు తీసుకెళ్లలేదు.

పెన్నానది గర్భం నుంచి రోజుకు 500 ట్రాక్టర్ల ఇసుకను అమ్ముకున్నారు. దాదాపు వెయ్యి కోట్ల రూపాయల ఇసుక దోపిడీ చేశారు. కర్నాటక ప్రాంతానికి తరలించి సొమ్ము చేసుకున్నారు. ఇసుకలోనే వెయ్యికోట్ల కుంభకోణం చేశారు. మీరు చల్లగా ఉన్నారు. గ్రామల్లో తాగునీటికి దిక్కులేదు. పశువులకు మేతలేదు.

2002కు పూర్వం ఉన్న కరువు పరిస్థితులు ఇప్పుడు మళ్లీ కనిపిస్తున్నాయి. వలసలు వెళ్లే పరిస్థితి. రైతుల పక్షాన నిలబడి ప్రశ్నించేందుకు వెళ్తుంటే పోలీసుల ద్వారా అడ్డుకుని కేసులు బనాయించారు. దుర్మార్గ పాలనలతో ఈ ప్రాంతం కరువుపీడిత ప్రాంతంగా మారుతోంది.

టమాటా పంటను రోడ్లపై పడేస్తున్నారు. అరటికి గిట్టుబాటు ధరలేదు. ఉల్లిగడ్డ ధర పూర్తిగా పడిపోయింది. అన్నదాతను ఇబ్బంది పెట్టిన ఈ ప్రభుత్వం నాశనం అవుతుంది.

110 గ్రామాలకు తాగునీటి కల్పించేందుకు పీఏబీఆర్ నుంచి 90 కోట్లు ఖర్చుతో పనులు ప్రారంభిస్తే ఈరోజు అతీగతీ లేదు. తాగునీరు లేక గ్రామాల్లో విలవిలలాడుతున్నారు. మహిళలు బిందెలు పట్టుకుని రోడ్డెక్కుతున్నారు. కమీషన్ల కోసం కాంట్రాక్టర్లను బెదిరిస్తున్నారు తప్పితే పనులు చేయించడం లేదు. వారికి బిల్లులు చెల్లించడం లేదు.

గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి రామగిరి, సీకేపల్లి మండలాలకు తాగునీరు ఇచ్చే కార్యక్రమానికి మేము శ్రీకారం చుట్టాం. ఆ పథాకానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. కానీ ఇప్పటిదాకా పరిటాల సునీత టెండర్లు పిలిపించలేదు. పాపంపేటలో దోపిడీ చేసిన సొమ్ము చాల్లేదా సునీతమ్మా! ఇసుక దోపిడీ సొమ్ము చాల్లేదా? ఇంకా పైపులైను కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు అడుగుతున్నావు. ప్రజలు మిమ్మల్ని తరిమితరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. మేము ప్రజల్లోకి వెళ్లి మీరు చేస్తున్న అన్యాయాలనుప్రజల ముందు ఎండా కడతాము అంటూ పత్రిక సమావేశంలో తెలిపారు

## అనంత ప్రజల గుండెచప్పుడు 'ఆర్ డీ టీ'కి లైన్ క్లియర్

కళ్యాణదుర్గం, మార్చి 24 (అనంత ప్రభ )
కళ్యాణదుర్గంఅనంతపురం జిల్లా కరువు పిడితా ప్రాతంలో ఆర్. డి. టీ. కోసం ఎన్నో ఉద్యమాల గడ్డ అనంతపురం జిల్లా అన్ని నిరూపించుకున్న కళ్యాణదుర్గం మాజీ ఎంపీ తలారి రంగయ్య అవిశ్రాంత పోరాటానికి దక్కిన గౌరవం!
ఏ జిల్లానైతే కరువు రక్కసి వేధిస్తుందో.. ఏ ప్రజలకైతే ఆకలి కేకలు అలవాటయ్యాయో.. ఆ పేద ప్రజల కళ్లలో వెలుగులు నింపే ఆర్. డి. టీ.(రూ–రల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్) సంస్థపై పడిన నీలి నీడలు నేటితో తొలగిపోయాయి.
కేంద్ర ప్రభుత్వం యఫ్. సి. ఆర్. ఏ.రెన్యూవల్ మంజూరు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులతో జిల్లా అంతటా పండగ వాతావరణం నెలకొంది.
ఈ విజయం కేవలం ఒక సంతకం వల్ల రాలేదు.. దీని వెనుక మాజీ ఎంపీ తలారి రంగయ్య గారి మొక్కవోని దీక్ష, కంటతడి పెట్టించే కృషీ దాగి ఉన్నాయి.

– అనంత గొంతుకగా ఢిల్లీలో గర్జన
ఆర్. డి. టి.సంస్థకు విదేశీ నిధుల అనుమతులు నిలిచిపోయినప్పుడు, వేలాది మంది అనాథలు, రైతులు, విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతుందని రంగయ్య గారు ఆవేదన చెందారు.
రాష్ట్రాల సరిహద్దులు దాటి, ఢిల్లీ వేదికగా దశలవారీగా ఉద్యమించారు. పార్లమెంటు ఆవరణలో వైస్సార్సీపీ ఎంపీలతో కలిసి ఆయన చేసిన నిరసన, కేంద్ర పీఠాన్ని కదిలించింది.

– నేరుగా అమిత్ షా వద్దకు – గుండె లోతుల్లోంచి విన్నపం
నిరసన తెలిపిన అదే రోజే, కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారిని కలిసి, ఫైళ్లలోని లెక్కలు కాదు.. అనంతపురం జిల్లా ప్రజల కన్నీటి గాథలను




వివరించారు.
"ఆర్. డి. టీ.అంటే కేవలం ఒక సంస్థ కాదు.. అది మా జిల్లా పేదల జీవనాధారం" అని ఆయన చెప్పిన మాటలు హోంమంత్రిని కదిలించాయి. ఫలితంగా, జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేరుస్తూ నేడు యఫ్. సి. ఆర్. ఏ.ఉత్తర్వులు వెలువడ్డాయి.
రాజకీయాలకు అతీతంగా, కేవలం సేవా దృక్పథంతో తలారి రంగయ్య గారు చేసిన ఈ పోరాటం జిల్లా చరిత్రలో నిలిచిపోతుంది. సామాన్యుల పక్షాన నిలబడి, అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన రంగయ్య గారిపై ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.
ఆర్ డీ టీ మళ్లీ పూర్తిస్థాయిలో సేవలు అందించే మార్గం సుగమం కావడంతో జిల్లా ప్రజల ముఖాల్లో చిరునవ్వులు వికసిస్తున్నాయి

## అంగన్వాడీ పిడికే పంగనామాలు

- కూడేరు మండల వ్యాప్తంగా మారని అంగన్వాడి తీరు
- మధ్యాహ్నం 3:7 గంటలకే విధుల నుండి నిష్క్రమణ
- తూతూ మంత్రంగా సూపర్వైజర్ పర్యవేక్షణ

కూడేరు, మార్చి 24 (అనంత ప్రభ)
కూడేరు మండల వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలు నిర్లక్ష్య నీడలో నియమ నిబంధనలు పాటించకుండా సమయపాలన లేకుండా అర్ధాంతరంగా డ్యూటీ అవర్స్ లో విధుల నుండి నిష్క్రమించి మధ్యలోనే ఇంటికి వెళ్లితున్నట్లు సమాచారం, అయితే రాష్ట్ర ప్రభుత్వం చిన్నపిల్లల భవిష్యత్తు కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీ కేంద్రాలను స్థాపించి వాటి విధి నిర్వహణకు చూసుకోవడానికి అంగన్వాడి కార్యకర్తలను ఆయాలను నియమించింది. ఐసిడిఎస్ వాటి పర్యేషణ కోసం మండల స్థాయి అంగన్వాడి సూప=ర్వైజర్లను, సూపర్వైజర్ల పనితీరు అంగన్వాడి కేంద్రాల పర్యవేక్షణ కోసం ఐసిడిఎస్ లో ప్రాజెక్టు స్థాయి అధికారుల ను నియమించి లక్షల లక్షల రూపాయలు ప్రజాధనాన్ని జీతాల రూపంలో చెల్లిస్తుంది. అయినప్పటికీ కొంతమంది రాజకీయ నాయకుల అండతో విధి నిర్వహణకు డుమ్మా కొట్టి మధ్యలోనే విధుల నుండి నిష్కరించడం అనవాతీగా మారింది. దాంతో పత్రిక విలేకరులుగా అంగన్వాడీ కేంద్రాల సమయపాలనలో అలసత్వం గురించి ఎవరైనా ప్రశ్నిస్తే, ప్రశ్నించే వారికి రాజకీయాన్ని అంటగట్టి అధికార బలాన్ని ప్రదర్శిస్తు ప్రశ్నించిన వారిపైనే అంగన్వాడి కేంద్రాలు దండయాత్రను చేయడం మొదలుపెట్టారు. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు జిల్లా కలెక్టర్ సూచన మేరకు బాధ్యతగా సమయాపాలన పాటిస్తూ విధులు నిర్వహించుకోవాల్సి ఉంటుందని పలు సమావేశాల్లో చెప్పినప్పటికీ మండల వ్యాప్తంగా ఏదో ఒక మూలన ఐసిడిఎస్ కేంద్రాలలో సమ–యపాలనలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు విధి నిర్వహణలో ఆలస్యం, మధ్యలోనే




విధుల నుండి నిష్క్రమించి ఇంటికి వెళ్లిపోవడం బాధ్యత రహితంగా మారడంతో చిన్నపిల్లల యొక్క భవిష్యత్తు అంధకారంలోకి నెట్టేస్తున్నట్లుగా అంగన్వాడీ కేంద్రాల పనితీరు అస్తవ్యస్తంగా తయారైంది. ఇంత జరుగుతా ఉన్నా మండల సూపర్వైజర్....ఏమో పర్యవేక్షణ అధికారి నేనే అంటూ రోజు అంగన్వాడీ కేంద్రాల చుట్టూ నామమాత్రంగా చెక్కర్ల కొడుతున్నప్పటికీ అంగన్వాడీ కేంద్రాల సమయపాలను ఆచరణలో సాధ్యపడడం లేదు. అంగన్వాడి కేంద్రాల కు మూడు గంటలకే తాళాలు వేసి టీచర్ల, ఆయాలు విధుల నుండి నిష్క్రమించి ఇంటికి వెళ్లిపోవడంతో మండల సూపర్వైజర్ తూతూ మంత్రంగా పర్యవేక్షిస్తున్నట్టు అర్థమవుతోంది.కాగా అంగన్వాడీ కేంద్రాలలో చిన్నపిల్లల యొక్క భవిష్యత్తు తీర్చిదిద్దాలన్న ప్రాజెక్టు డైరెక్టర్ ఆశయాలు కాస్త నీరుగాలి పోతున్నాయి. మండల వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రంలో పనితీరు పర్యవేక్షణ అస్తవ్యస్తంగా తయారై అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు ప్రాజెక్ట్ పర్యవేక్షణ అధికారులను సైతం లెక్క చేయకుండా మధ్యలోను విధుల నుండి నిష్క్రమిస్తున్నట్లు మండల వ్యాప్తంగా విమర్శలు బలంగా వినపడుతున్నాయి.

## ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ

ధర్మవరం, మార్చి 24 (అనంత ప్రభ )
రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రాజకీయ చాణుక్యం, దూరదృష్టి, మరియు కేంద్ర–రాష్ట్ర నాయకత్వంతో ఉన్న సమన్వయం ఫలితంగా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు ఒక మహత్త–రమైన శుభవార్త లభించింది. రాయలసీమ ప్రాంతంలో గత 55 సంవత్సరాలుగా నిరుపేదలకు వైద్య, విద్య, ఉపాధి, మహిళా సాధికారత రంగాల్లో అప్రతిహత సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్ పునరుద్ధరణ నేడు విజయవంతంగా జరిగింది. ఈ పునరుద్ధరణ వెనుక మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి నిరంతర శ్రమ, కృషి, మరియు పట్టుదల ప్రధాన కారణంగా నిలిచాయి. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా గారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో ఉన్న సాన్నిహిత్యాన్ని సమర్థంగా వినియోగించుకుంటూ, ఆర్డీటీ సంస్థకు సంబంధించిన ఎఫ్‌సీఆర్ఏ సమస్యను పరిష్కరించేందుకు మంత్రి గారు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమ–యంలో మంచో ఫెర్రర్ గారికి ఇచ్చిన హామీ మేరకు, ఆ హామీని నెరవేర్చే దిశగా మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు పలుమార్లు ఢిల్లీకి వెళ్లి, కేంద్ర మంత్రులతో చర్చలు జరిపారు. ముఖ్యంగా కేంద్ర హోంశాఖతో సమన్వయం కొనసాగిస్తూ, సమస్య పరిష్కారానికి అహర్నిశలు శ్రమించారు. ఆ కృషి ఫలితంగా నేడు ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ సాధ్యమైంది. గత వైఎస్సార్‌సీపీ



ప్రభుత్వ హయాంలో ఆర్డీటీ వంటి ప్రజాసేవా సంస్థలు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కారం కాని స్థితిలో ఉండగా, ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాత్రం ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టమవుతోంది. పేద ప్రజలకు సేవలు అందిస్తున్న సంస్థలకు అండగా నిలుస్తూ, వాటి అభివృద్ధికి తోడ్పడటం ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యంగా నిలిచింది. రాయలసీమ గడ్డపై ఆర్డీటీ సంస్థ అందిస్తున్న సేవలు లక్షలాది నిరుపేదల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయి. ఇప్పుడు ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణతో ఆ సేవలు మరింత విస్తరించనున్నాయి. ఇది ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధికి, ముఖ్యంగా పేద ప్రజల సంక్షేమానికి కీలక మైలురాయిగా నిలుస్తుంది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ఆర్డీటీ సంస్థ ప్రతినిధులు మంత్రి సత్యకుమార్ యాదవ్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేసినందుకు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

ఆత్మకూరు, మార్చి 24 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆర్డిటీ యొక్క ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం పేదల ఆపన్న హస్తం ఆర్డిటి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ యొక్క ఎఫ్ సి ఆర్ ఎ ప్రక్రియ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్,ఐటీ అండ్ ఎడ్యుకేషన్ మినిస్టర్ నారాలోకేష్ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేసిన సందర్భంగా అందుకు సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీ , మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు కు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, ఐటీ అండ్ ఎడ్యుకేషన్ మంత్రి లోకేష్ కి ప్రియతమ రాప్తాడు శాసనసభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, మాజీ కన్వీనర్లు



అనుమతి చౌదరి, మాజీ సర్పంచ్ బాల నాయక్, హిందూపురం పార్లమెంట్ సరళ, హిందూపురం పార్లమెంట్ లక్ష్మి దేవమ్మ, వాల్మీకి సాధికార సర్వే కందల, సీనియర్ నాయకుడు నరసింహులు, ఓబుళపతి, మూడిన్ల ఆది, తిప్పు స్వామి, రామదాసు గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏకాంత, డీలర్ల మల్లన్న, సుధాకర్, పూల ఓబుల పతి,ఎస్టీ సెల్ కేశవ, ఉమాపతి, పోతన్న, కొండన్న, రాజశేఖర్, వార్డ్ నెంబర్ సీతయ్య, తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

AP 4PG 25 - 3- 2026 wednesdayqxp_Layout 1 24-03-2026 10:23 PM Page 2



# అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, మార్చి 24 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో గల అగాపే వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకుడు బత్తల ప్రసాదు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన తెల్లాకుల కేశమ్మ రెండవ వర్ధంతి సందర్భంగా ఆమె భర్త తెల్లాకుల కొండన్న వారి కుటుంబ సభ్యులు ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు మరియు ఆశ్రమ నిర్వాహకుడు బత్తల ప్రసాద్ తెల్లాకుల కొండన్న కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాకుల కొండన్న కుటుంబ సభ్యులు రమణయ్య, సుధాకర్, ప్రవల్లిక, నాగలక్ష్మి, జనార్ధన్,కుమార్, తిరుపాల్, నరేష్, శివ, మల్లి తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు

# ప్రపంచ శాంతి కోసం పాస్టర్ల ప్రత్యేక ప్రార్థనలు



యాడికి ,మార్చి 24 (అనంత ప్రభ)

ప్రపంచవ్యాప్తంగా యుద్ధాల ముప్పు పెరిగిపోతున్న ఈ సమయంలో తాడిపత్రి, యాడికి పరిసర ప్రాంతాల చర్చి పాస్టర్లు శాంతి కోసం ఐక్యంగా ప్రార్థనలు చేశారు. యుద్ధాల్లో చిన్నారులు, యువకులు, వృద్ధులు ప్రాణాలు కోల్పోతున్న దారుణంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, మానవాళి రక్షణ కోసం దేవుని శరణు కోరుతూ సుమారు 70 మంది పాస్టర్లు కలిసి ఉపవాస ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న సంఘర్షణల కారణంగా గ్యాస్, ఆయిల్, పెట్రోల్ ధరలు పెరిగిపోవడం ప్రజల జీవనాన్ని మరింత కష్టాల్లోకి నెట్టిందని పాస్టర్లు పేర్కొన్నారు. యుద్ధాలు ఆగి, దేశాలు శాంతి మార్గాన్ని అనుసరించాలని, మానవతా విలువలు నిలవాలని ప్రార్థనలు సాగించారు. ఈ శాంతి ప్రార్థనాసభను పాస్టర్ కరుణాకర్, ప్రవీణ్, కాలేబు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా డాక్టర్ వైయస్ థామస్ రెడ్డి, మోజెస్ బింగి, ప్రభాకర్, పాస్టర్ చార్లెస్, పాస్టర్ ప్రసాద్, పాస్టర్ స్టీఫెన్, గణేష్ తదితరులు పాల్గొని ప్రార్థనలకు తోడ్పడ్డారు. వివిధ సంఘాలకు చెందిన పాస్టర్లు, తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రపంచ శాంతికోసము హృదయపూర్వకంగా ప్రార్థించటం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

# బదిలీపై వెళ్లిన వైద్యాధికారికి ఘన సన్మానం



యాడికి, మార్చి 24 (అనంత ప్రభ)

చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ద్వితీయ వైద్యాధికారిగా సేవలు అందించిన డాక్టర్ కేశవానంద బదిలీపై వెళ్లడం నేపథ్యంలో ఆరోగ్య కేంద్రంలో సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. పీజీ ఆర్థోలో ఉన్నత విద్యార్హత సాధించి తదుపరి విధులకు వెళ్లుతున్న ఆయనను వైద్యాధికారులు మరియు సిబ్బంది శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రథమ వైద్యాధికారి డాక్టర్ లావణ్య మాట్లాడుతూ డాక్టర్ కేశవానంద పేదవారికి అమూల్యమైన సేవలు అందించారు. కర్తవ్యాన్ని ప్రథమ ప్రాధాన్యంగా చూసే వైద్యుడిగా ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు అని ప్రశంసించారు. డాక్టర్ కేశవానంద మాట్లాడుతూ చుక్కలూరు పీఎచ్‌సీలో పనిచేయడం నాకు గొప్ప అనుభవం. ఇక్కడి సిబ్బంది ఇచ్చిన సహకారం,ప్రోత్సాహం నాకు పీజీ సీటు సాధించడానికి కీలకంగా నిలిచింది. ప్రజల ప్రేమ, సహోద్యోగుల మద్దతు ఎప్పటికీ మరువలేను అని అన్నారు. తరువాత వైద్య సిబ్బంది తరఫున డాక్టర్ కేశవానందకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భావోద్వేగభరిత వాతావరణంలో సన్మానం నిర్వహించారు. కో లోకేటెడ్ సిబ్బంది, పీఎచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అన్యాక్రాంతమైన స్వామివారి భూముల గురించి నేడు చర్చ

యాడికి, మార్చి 24 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధి, అలాగే స్వామివారి అన్యాక్రాంత భూముల పరిరక్షణపై నేడు సమావేశం జరుగనుంది. ఈ సందర్భంగా పెద్దలు శ్రీ జేసీ ప్రభాకర్ రెడ్డి గారు నేడు ఉదయం 10 గంటలకు యాడికి గ్రామానికి విచ్చేసి ఆలయములో భక్తులతో, గ్రామ పెద్దలతో, కమిటీ సభ్యులతో సమావేశం కానున్నారు. ఆలయ అభివృద్ధి, భూములపై కొనసాగుతున్న సమస్యలు, భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పన వంటి అంశాలు ఈ సమావేశంలో చర్చించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. యాడికి మండల ప్రజలు, భక్తులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ విజ్ఞప్తి చేసింది






# జీఎస్టీపై అవగాహన సదస్సు






యాడికి, మార్చి 24 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో జీఎస్టీ రవితేజ ఆధ్వర్యంలో సేల్స్ టాక్స్, వృత్తి పన్ను శాఖాధికారులచే వ్యాపారస్తుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అధికారులు మాట్లాడుతూ సంవత్సరానికి 40 లక్షల రూపాయల టర్నోవర్ ఉంటే తప్పనిసరిగా జీఎస్టీ నమోదు తీసుకోవాలని, అంతకంటే తక్కువ టర్నోవర్ ఉన్న వ్యాపారులు కాంపొజిషన్ స్కీమ్ ద్వారా మూడు నెలలకు ఒకసారి టాక్స్ చెల్లించాలని సూచించారు. టాక్స్‌లు చెల్లించకుండా డబ్బులను నిల్వ చేస్తే అవి బ్లాక్ మనీగా పరిగణించబడతాయని, అలాంటి డబ్బుపై వ్యాపారులకు హక్కు ఉండదని అన్నారు. ప్రభుత్వానికి టాక్స్ చెల్లించడం ద్వారా ఆర్థిక లావాదేవీలు వైట్ మనీగా మారుతాయని, అప్పుడు బ్యాంకు డిపాజిట్లు, వ్యాపార విస్తరణ మొదలైనవాటిలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. వ్యాపారస్తులు తమ సమస్యలను అధికారులకు తెలియజేయగా చట్టపరంగా అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సిటిఒ అధికారులు అమర్నాథ్ రెడ్డి, డిసిటిఒ శ్రీనివాసులు, వెంకటేష్ బాబు మరియు యాడికి మండలం నుండి పట్టు చీరల వ్యాపారస్తులు, కిరాణా వ్యాపారులు, క్లాత్ వ్యాపారులు సహా పలువురు పాల్గొన్నారు

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి ఘన సన్మానం



యాడికి, మార్చి 24 (అనంత ప్రభ )

యాడికి మండలము వేములపాడు గ్రామంలో కామ్రేడ్ వికే వెంకటరామిరెడ్డి 3వ వర్ధంతిని సిపిఐ నాయకులు రైతులు గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ వికే వెంకటరామిరెడ్డి ప్రజల కోసం చేసిన సేవలు, గ్రామస్తులకు అందించిన వైద్య సహాయం, పేదల కోసం ఆయన చేసిన పోరాటాలను స్ఫూర్తిదాయకంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవలో విశేష పాత్ర పోషిస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారిని మరియు పలువురిని వికే వెంకటరామిరెడ్డి కుమారుడు వి.కె. ప్రదీప్ రెడ్డి చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వి.కె. ప్రదీప్ కుమార్ రెడ్డి, సర్పంచ్ మైలా ఓంకారమ్మ, ఆలూరు రమేష్ కుమార్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు బండారు బాలకృష్ణ, చందగాని ధ్రువ నారాయణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, పర్లపాటి మహేంద్ర, టి. లక్ష్మి కాంతమ్మ, సిద్ధవటం తిరుమలరెడ్డి, పల్లా శ్రీరంగ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి పదవికి రాజీనామా.....

## ఎం ఆదినారాయణ




శింగనమల, మార్చి 24 (అనంత ప్రభ )

శింగనమల మండల కేంద్రంలోదుర్గా ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి పదవికి రాజీనామా. చేసినట్లు.. ఎం ఆదినారాయణ ప్రెస్ క్లబ్ లో సమావేశంలో తెలిపారు మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ దుర్గాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీలో కార్యదర్శిగా ఆదినారాయణ నియమించడం జరిగింది. అయితే నా వ్యక్తిగత కారణాలవల్ల నేను ఆలయ అభివృద్ధికి సేవ చేయలేకపోతున్నానని అని దుర్గాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి.. కమిటీకి ఏర్పాటు అయినప్పటి నుంచి ఈరోజు వరకు కమిటీకి సంబంధించిన ఏ విషయమైనా శింగనమల గ్రామ ప్రజలకు తెలియజేయడానికి ఎవరు ఎప్పుడు పిలిచినా వారు అడిగిన సమాచారం తెలియజేస్తానని అలాగే రేపటి నుంచి జరుగు విషయాలకు నాకు ఎటువంటి బాధ్యత ఉండదని తెలియజేస్తూన్నాను. ఎం ఆదినారాయణ విలేకరుల సమావేశంలో తెలిపారు

# కామ్రేడ్ వీకే వెంకటరామిరెడ్డి ఆశయాలు కొనసాగిద్దాం





యాడికి, మార్చి 24 (అనంత ప్రభ )

పేదల పక్షపాతి, కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ వీకే వెంకటరామిరెడ్డి ఆశయాలను కొనసాగించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి. జాఫర్ పిలుపునిచ్చారు. యాడికి మండలంలోని వేములపాడు గ్రామంలో కామ్రేడ్ వెంకటరామిరెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు వీకే ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, రైతులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని దివంగత నేత చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. సభకు అబ్దుల్ రజాక్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి. జాఫర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ కామ్రేడ్ వీకే వెంకటరామిరెడ్డి విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు ఉద్యమంపై ఆకర్షితులై అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎబివిఎఫ్) లో క్రియాశీలకంగా పనిచేశాడని, అనంతరం యాడికి మండలంలోని వేములపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్, సొసైటీ సింగిల్ విండో అధ్యక్షులుగా ప్రజల కోసం అహర్నిశలు సేవలందించారని తెలిపారు. భూస్వామ్య, పెత్తందారీ వ్యవస్థలపై జరిగిన ఉద్యమాలలో ముందు వరుసలో నిలిచి కార్మిక,రైతు హక్కుల కోసం జీవితాంతం పోరాడిన నాయకుడని గుర్తుచేశారు. అమరజీవి కామ్రేడ్ వీకే ఆదినారాయణరెడ్డి స్ఫూర్తితో మొత్తం కుటుంబం కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ముందంజలో సాగిందని పేర్కొన్నారు. మెగా రక్తదాన శిబిరంలో 72 మంది స్వచ్ఛంద రక్తదానం చేయగా, అనంతరం సేవా కార్యక్రమాలలో పాల్గొన్న స్వచ్ఛంద సేవకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, సీనియర్ నాయకులు ఎద్దుల సూర్యనారాయణరెడ్డి, యాడికి మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, మార్పు డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, పెద్దవడుగూరు మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్, సిపిఐ నాయకులు శ్రీరాములు, ఓబిరెడ్డి, నీలూరు లక్ష్మయ్య, సర్పంచ్ ఓంకార్, విద్యావేత్త శ్యామ్ సుందర్ నాయుడు, జూటూరు బషీర్, గుత్తి కార్యదర్శి రాందాస్, నారాయణ, చిన్న కుల్లాయి రెడ్డి, జూటూరు అర్షద్, సాంబశివుడు, రసూల్ సహా అనేక మంది పాల్గొన్నారు

# ఆర్‌డిటి సంస్థ ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్ రీన్యువల్‌కు సహకారం

## -- ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు



ఆదోని, మార్చి 24 (అనంత ప్రభ)

24-03-2026: కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం మరియు కర్నూలు జిల్లాలకు వరప్రదాయంగా సేవలందిస్తున్న ఆర్‌డిటి సంస్థ యొక్క ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్ రీన్యువల్ కావడానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

రాష్ట్రంలో ఆర్‌డిటి సంస్థ అనాధలకు ఆశ్రయాల ఏర్పాటు, వికలాంగులకు అవసరమైన పరికరాల పంపిణీ, విద్యాలయాల అభివృద్ధి, పేద--ధనిక అనే తేడా లేకుండా అందరికీ వైద్య సేవలు అందించే ఆసుపత్రుల నిర్వహణ, రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పరికరాల పంపిణీ, పండ్ల తోటల అభివృద్ధి, క్రీడాకారులను ప్రోత్సహించడం మరియు క్రీడా మైదానాల నిర్మాణం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అలాగే విద్యలో ప్రతిభ కనబరుస్తున్న పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తోంది.

ఈ నేపథ్యంలో ఆర్‌డిటి సంస్థ ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్ రీన్యువల్ జరగడానికి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి సహకరించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

గుడిసె ఆది కృష్ణమ్మ, కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు

# మంగళగిరి టిడిపి పార్టీ ఆఫీసులో స్పందన కార్యక్రమం

## -- ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు



ఆదోని, మార్చి 24 (అనంత ప్రభ)

ఈరోజు మంగళగిరి టిడిపి పార్టీ ఆఫీసులో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో భాగంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది.

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్పను కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. లోకేష్ ఆదేశాల మేరకు మంగళగిరి పార్టీ ఆఫీసులో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.

ప్రజలు తెలిపిన సమస్యలను అధికారులు సమక్షంలో పరిశీలించి, కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను వారం రోజుల్లో న్యాయపరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రాష్ట్రంలో ప్రజలకు సమస్యలు లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అందుకే ప్రతి సోమవారం మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించే ప్రయత్నం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు

# సర్వేనెంబర్ 535 ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్




కూడేరు, మార్చి 24 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 535 ను మంగళవారం రోజున జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, ఆర్డిఓ కేశవ నాయుడు మండల రెవెన్యూ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. సర్వేనెంబర్ 535 లోని ఏపీఐఏసి (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ) భూమిని ఎమ్ఐ జి లేఔట్లలో జరుగుతున్న పనులను డిప్యూటీ తహశీల్దారు ఉదయ భాస్కర్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాదను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏపీఐఐసీ భూమికి సంబంధించి బళ్లారి జాతీయ రహదారి నుండి ఎం ఐ జి లేఔట్ కు దారిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, సి.విష్ణు చరణ్, ఆర్డీవో కేశవ నాయుడు, ఇన్చార్జి తహశీల్దారు ఉదయ భాస్కర్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు దబ్బర ప్రసాద్, మండల సర్వేయర్లు విలేజ్ రెవెన్యూ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి నారా లోకేష్ చొరవతోనే ఆర్డీటీకి అనుమతులు

## శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల, మార్చి 24 (అనంత ప్రభ)

మంత్రి శ్రీ నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఆర్డీటీకి అనుమతులు లభించాయని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు. ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ ప్రకారం ఆర్డీటీ రెన్యువల్ కావడంపై ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపి రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సేవలు కొనసాగించేలా శాశ్వత పరిష్కారం తీసుకొచ్చిన మంత్రి శ్రీ నారా లోకేష్ రాయలసీమ ప్రజల తరపున ధన్యవాదాలు. యువగళం పాదయాత్రలో యువనేత శ్రీ నారా లోకేష్.అనంతపురంలో పర్యటించిన సమ–యంలో ఆర్డీటీ సేవలు యథావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకుంటానని ఇచ్చిన హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకున్నారు. అనంతపురం జిల్లాకు ఇది ఒక వరంలాంటిది. అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ చూపి ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీగారు, కేంద్ర మంత్రి అమిత్ షా దృష్టికి



సమస్యను తీసుకెళ్లి పరిష్కారం లభించేలా చేశారు' అని చెప్పుకొచ్చారు.

రాయలసీమలో అభాగ్యులకు అండగా సేవలందిస్తున్న ఆర్డీటీని కొనసాగించేందుకు చొరవ తీసుకున్న శ్రీ నారా లోకేష్, శ్రీ నారా చంద్రబాబునాయుడు అనంతపురం చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు. 1969 నుంచి లక్షలాదిమంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్‌కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని తెలిపారు. విద్య, వైద్యం, సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, క్రీడల్లో ఈ ట్రస్ట్ విశేషమైన సేవలు అందిస్తుందని, పేదల జీవితాల్లో విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి ద్వారా మార్పులు తీసుకురావాలన్న కూటమి ప్రభుత్వ అజెండా, ఆర్డీటీ లక్ష్యం కూడా ఒకటే అని తెలిపారు.

బండారు శ్రావణి శ్రీ ఇంకా మాట్లాడుతూ.. 'ఆర్డీటీని ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ పొడగించకుండా కేంద్రం నిలిపివేస్తే వైసీపీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఆదివాసీల సంక్షేమం, దళితవాడల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పేదరిక నిర్మూలన లాంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న ఈ సంస్థకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలబడుతుంది. దశాబ్దాలుగా పేదల కోసం సేవలందిస్తున్న ఈ సంస్థ నేడు మళ్లీ తన కార్యకలాపాలను యథావిధిగా కొనసాగిస్తోందంటే ఆ కూటమి ప్రభుత్వం చొరవతోనే సాధ్యమైంది' అని చెప్పుకొచ్చారు.

# వైభవంగా వ్యాలీ గ్రీన్ అధినేత జన్మదిన వేడుకలు....

## సరికొత్త బ్రాండ్ లోగో ఆవిష్కరణ...

అనంతపురం, మార్చి 24 (అనంత ప్రభ )

అనంతపురం.అనంతపురం జిల్లా గజరాంపల్లి గ్రామంలో మహిళాభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వ్యాలీ గ్రీన్ గార్మెంట్ ఫ్యాక్టరీ అధినేత పెరుమాళ్ల జీవానంద రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం గార్మెంట్ ఫ్యాక్టరీ నందు అభిమానులు వర్కర్లు పలువురు రాజకీయ నాయకుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. జీవానంద రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన యొక్క సేవ స్ఫూర్తిని మరియు దశాబ్ద కాలపు కిందటి నుంచి ఆయన చేసిన సేవలను పలువురు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు కొనియాడారు. ఆయన జన్మదిన సందర్భంగా ప్రారంభ దశ నుంచి ఇప్పటివరకు ఆయన చేసిన సేవా కార్యక్రమాలతో కూడిన వీడియో డిజిటల్ స్క్రీన్ పై ప్లే చేయడం అందరిని ఆకట్టుకుంది. ఆయన జన్మదిన వేడుకలు సందర్భంగా ఆయన పెద్ద కుమారుడు మహానంద రెడ్డి చేతులమీదుగా గార్మెంట్ ఫ్యాక్టరీలో తయారవు–తున్న దుస్తులకు సంబంధించిన సరికొత్త బ్రాండ్ లోగోను ఆవిష్కరించడం జరిగింది. ఈ బ్రాండ్ దేశంలోని పలు అత్యున్నత బ్రాండ్లతో పోటీపడుతూ



అత్యున్నతమైన బ్రాండ్ గా రూపాంతరం చెందాలని అందరూ ఆకాంక్షించారు. అదేవిధంగా జన్మదినం సందర్భంగా పెరుమాళ్ళ జీవనందరెడ్డి గారికి 47 కేజీల కేకు కట్ చేసి అభిమానులు జన్మదిన వేడుకలను జరిపించారు. అభిమానులు రాజకీయ నాయకులు పుష్పగుచ్ఛములు శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆతిథ్యం స్వీకరించి వెళ్లడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మహిళా అభిమానులు మరియు ఫ్యాక్టరీల్లో వివిధ విభాగాల లో పనిచేస్తున్నటువంటి మహిళలు అందరు సంతోషకరంగా నృత్యాలు చేసి తమ అభిమానాన్ని వ్యక్తపరచుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు పిజేఆర్ అభిమానులు వ్యాలీ గ్రీన్ గార్మెంట్ మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# రైతన్న మీకోసం వారోత్సవాలు -- నారాయణపురంలో 5వ రోజు కార్యక్రమం

ఆదోని, మార్చి 24 (అనంత ప్రభ)

ఆదోని టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో "రైతన్న మీకోసం" కార్యక్రమం నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతన్న మీకోసం వారోత్సవాలు" కార్యక్రమంలో భాగంగా 5వ రోజు నారాయణపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఉమాపతి నాయుడు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రైతుల ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ, రైతుల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. రైతు అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి



రైతుకు సంక్షేమ పథకాల ప్రయోజనం చేరేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.

అలాగే రైతులకు కరపత్రాలు పంపిణీ చేసి, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులతో సన్నిహితంగా మమేకమవుతూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు: మార్కెట్ యార్డ్ చైర్మన్ శారదా భాయ్, రంగస్వామి నాయుడు, శ్రీకాంత్ రెడ్డి, ఎల్ఎల్‌సి చైర్మన్ రామస్వామి, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప, మండల అధ్యక్షుడు శివప్ప, రంగన్న, జిందే శంకర్, ఎక్స్ కౌన్సిలర్ అంజి, అయ్యన్న, గిడ్డయ్య, కిష్టప్ప, శ్రీరాములు, వెంకటేష్, చాగి రాము, చాగి గుల, చక్రవర్తి పాల్గొన్నారు.

గ్రామ నాయకులు: ఎక్స్ ఎంపీటీసీ చంద్రశేఖర్, ఎంపీటీసీ కర్రెప్ప, సిద్ధిలింగ, గణేష్, చంద్రబాబు, కోసిగి మల్లికార్జున, మల్లేష్ తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# మన ఆడబిడ్డల ఆరోగ్యం -- మన భవిష్యత్తు

## గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ కార్యక్రమం విజయవంతం

ఆదోని, మార్చి 24 (అనంత ప్రభ)

కర్నూలు జిల్లా ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామంలో గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక వ్యాక్సిన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా 14 నుండి 15 సంవత్సరాల లోపు వయస్సు గల ఆడబిడ్డలకు ఉచితంగా వ్యాక్సిన్ అందించారు.

ఈ సందర్భంగా డాక్టర్ ఆశలత మేడం మాట్లాడుతూ, గర్భాశయ ముఖ క్యాన్సర్ అనేది మెల్లగా గుర్తించకుండా వచ్చే ప్రమాదకర వ్యాధి అని తెలిపారు. ఈ వ్యాధి సాధారణంగా మొదట్లో లక్షణాలు కనిపించకుండానే గర్భాశయ ముఖద్వారం ద్వారా అభివృద్ధి చెందుతుందని, గుర్తించే



సమయానికి చాలా సంవత్సరాలు గడిచిపోయే అవకాశం ఉంటుందని చెపా–ఁరు. అయితే ముందుగానే వ్యాక్సిన్ వేయించుకుంటే ఈ వ్యాధి వచ్చే అవకాశాన్ని గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు.

అలాగే ఈ వ్యాక్సిన్ నాలుగు రకాల వై–రస్‌ల నుంచి రక్షణ కల్పిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా ప్రభుత్వం అందిస్తున్న ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కవిత కుమారి, శేషవళి, వెంకటేష్ సర్, శ్రీష మేడం, సౌజన్య, రాజేశ్వరి, అనిత, ధనలక్ష్మి, నాగవేణి తదితరులు పాల్గొని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

గ్రామంలోని తల్లిదండ్రులు మంచి స్పందన చూపుతూ తమ ఆడబిడ్డలను వ్యాక్సిన్ కేంద్రాలకు తీసుకువచ్చి టీకాలు వేయించారు. ఇంకా మిగిలిన వారు కూడా ముందుకు వచ్చి ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు

# ఒక నిర్ణయం... ఒక మార్పు -- శుభ్రంగా మారిన ధర్మవరం చెరువు

## మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలతో ధర్మవరం చెరువు శుభ్రత

ధర్మవరం, మార్చి 24 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ గారి ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ధర్మవరం చెర–ువు శుభ్రత పనులు వేగవంతంగా చేపట్టబడ్డాయని మంత్రి కార్యాలయం తెలిపారు. ఇటీవల చెత్తాచెదారంతో పూర్తిగా కాలుష్యానికి గురైన ధర్మవరం చెరువు పరిస్థితి ప్రజల్లో ఆందోళనకు కారణమైంది. ఈ నేపథ్యంలో మంత్రి గారు వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి కార్యాలయం వివరించింది. ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి చెరువులో




పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను పూర్తిగా తొలగించి శుభ్రపరిచినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ఈ శుభ్రత చర్యల ఫలితంగా చెరువు నీటి నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని మంత్రి కార్యాలయం పేర్కొంది. ముందు చెత్తతో నిండిపోయిన చెరువు ఇప్పుడు పరిశుభ్రంగా మారి స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తున్నట్లు మంత్రి కార్యాలయం వివరించింది. ప్రజల ఆరోగ్యం కాపాడటం ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత. పరిశుభ్రమైన పరిసరాలు ఉండాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలి. చెర–ువులు, కాలువలు చెత్తతో కలుషితం కాకుండా ప్రజలు సహకరించాలి అని మంత్రి సూచించినట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. అలాగే భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా చెరువు వద్ద క్రమం తప్పకుండా పర్యవేక్షణ, శుభ్రత కార్యక్రమాలు కొనసాగించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి కార్యాలయం వివరించింది. చెత్త వే–యకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కూడా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శాంసన్, మేస్త్రి ఆంజనేయులు, శానిటరీ సెక్రటరీలు శంకర్ నారాయణ, అన్నపూర్ణ, సిబ్బంది, పాల్గొన్నారు.

# నిజాముద్దీన్ కాలనీ ప్రజల సమస్యలపై తక్షణ చర్య అవసరం

ఆదోని, మార్చి 24 (అనంత ప్రభ)

ఆదోని పట్టణంలోని నిజాముద్దీన్ కాలనీ ప్రజలు గత ఒక సంవత్సరం నుంచి మౌలిక సదుపాయాల లేమితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ప్రజా మరుగుదొడ్లు లేకపోవడం వల్ల మహిళలు, పిల్లలు, వృద్ధులు రోజువారీ జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు మునిసిపల్ కౌన్సిల్‌లో ₹25 లక్షల వ్యయంతో ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి అధికారిక అనుమతి మంజూరు చేయబడింది. పనులను కాంట్రాక్టర్‌కు అప్పగించి వర్క్ ఆర్డర్ కూడా జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడం కాలనీ ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది.



అదేవిధంగా ₹16 లక్షల వ్యయంతో చేపట్టాల్సిన డ్రైనేజీ పనులు కూడా శాంక్షన్ అయినప్పటికీ అమలు దశకు రాకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈ నిర్లక్ష్యం కారణంగా కాలనీలో పరిశుభ్రత సమస్యలు పెరిగి ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడుతోంది. శాంక్షన్ అయిన ప్రజా మరుగుదొడ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, డ్రైనేజీ పనులను ఆలస్యం లేకుండా చేపట్టి, అన్ని పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడం మునిసిపల్ అధికారుల ప్రాథమిక బాధ్యత అని వారు పేర్కొన్నారు. తక్షణమే పనులు ప్రారంభం కాకపోతే నిజాముద్దీన్ కాలనీ ప్రజలతో కలిసి నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు మునిసిపల్ కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ నిజామి తెలిపారు.

ఫయాజ్ అహ్మద్ నిజామి
మునిసిపల్ కౌన్సిలర్
వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి

# ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ అనుమతి: ఐక్య పోరాటానికి విజయ ఫలితం

- ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ కోసం ధర్నా, లక్ష సంతకాల సేకరణ
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాయి,
- వైఎస్సార్ సీపీ తో పాటు కాంగ్రెస్, సీపీఐ సిపిఎం ప్రజా సంఘాల విజయం
- ఆర్డీటీ అధినేత మ్యాంచు ఫెర్రర్ కు అభినందనలు మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి

అనంతపురం, మార్చి 24 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ప్రజలకు సంజీవినిగా నిలిచిన ఆర్డీటీ కి ఎఫ్‌సీఆర్ఏ అనుమతి మంజూరు చేయడం పట్ల ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి స్పందించారు. కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం తమ పోరాటానికి లభించిన విజయంగా మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయడం పై వైఎస్సార్‌సీపీ ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ప్రెస్ నోట్ విడుదల చేశారు. వైఎస్సార్‌సీపీ తో పాటు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల సమిష్టి కృషి వల్లే ఈ అనుమతి సాధ్యమైందని ఆయన




తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీటీ వ్యవస్థాపక కుటుంబానికి చెందిన మ్యాంచు ఫెర్రర్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ అనుమతి రావడంతో సంస్థ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు మార్గం సుగమం అవుతుందని విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. అంతే కాకుండా కళ్యాణదుర్గం ఇంచార్జి తలారి రంగయ్య ఆధ్వర్యంలో జరిగిన పాదయాత్ర, సంతకాల సేకరణ కేంద్రం పై మరింత ఒత్తిడి పెంచాయని పేర్కొన్నారు. పైగా ఢిల్లీ స్థాయిలో తమ పార్టీ ఎంపీలు ప్రధాని కలిసి విన్నవించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ పోరాటంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉరవకొండలో నిర్వహించిన ధర్నా, లక్ష సంతకాల సేకరణ, అఖిలపక్ష సమావేశం, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ వంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషించాయని ఆయన గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించడం ద్వారా ఒత్తిడి పెంచినట్లు తెలిపారు. ఈ పోరాటంలో తమతో కలిసి నడిచిన కాంగ్రెస్, వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర సంఘాలు, విద్యార్థి సంఘాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజా ప్రయోజనాల కోసం ఇలాంటి ఐక్య పోరాటాలు కొనసాగాలని ఆకాంక్షించారు

# ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ పై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హర్షం

అనంతపురం, మార్చి 24 (అనంత ప్రభ)

అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో మీడియాతో తన ఆనందాన్ని పంచుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

ఆర్డిటి సంస్థ ఐదారు దశాబ్దాలుగా జిల్లాకు ఎనలేని సేవలు చేసింది

విద్య, వైద్యం పరంగా కొన్ని లక్షల మందికి సేవలు అందించింది

వైసిపి ప్రభుత్వ హయాంలోనే ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ పై ఆటంకాలు ఏర్పడ్డాయి

కానీ ఏ రోజు దాని గురించి వారు పట్టించుకోలేదు

వారి నిర్లక్ష్యం ఫలితంగానే నిధులు ఆగిపోయే పరిస్థితి వరకు వచ్చింది

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి



ముఖ్యమంత్రి చంద్రబాబు గారు జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు

మంత్రి నారా లోకేష్ గారు ఆరోజే స్పష్టమైన హామీ ఇచ్చారు

పలుసార్లు ప్రధాని, హోం మంత్రి తోపాటు ఢిల్లీ పెద్దలతో ఆర్డిటి విషయం మీద మాట్లాడారు

దాని ఫలితంగానే ఇవాళ ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయింది

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com